www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 18 సెప్టెంబర్ 2024

5

తూర్పుగోదావరి



ఆలిండియా సైనిక్ క్యాంప్‌నకు 'ఆర్ట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ప్రభుత్వ అటానమస్ కళాశాల విద్యార్థులు ఆలిండియా థలసైనిక్ క్యాంప్(న్యూఢిల్లీ)-2024నకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం డిగ్రీ విద్యార్థులు సురేంద్రబాబు, లితేశ్య, ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రవీణ్ కుమార్ దొర రాజమండ్రి, కర్నూల్ అనంతపురంలో ఏర్పాటు చేసిన 8 క్యాంప్‌ల్లో పాల్గొనిచివరిదైన ఢిల్లీ క్యాంప్‌నకు ఎన్నికయ్యారని తెలిపారు. ఆబ్టికల్ ట్రైనింగ్, టెంట్ పిచ్చింగ్, జడ్జింగ్ డిస్టెన్స్, ఫీల్డ్ సిగ్నల్ అనే అంశాల్లో వీరు ఉత్తమ ప్రతిభ చూపారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ ఈసుబ్ బాషాషేక్, డాక్టర్ కె.అనూష పాల్గొన్నారు.

మంట నూనె

దిగుమతి సుంక పెంచడంతో వంట నూనెల ధరలు మండుతున్నాయి. ఒకే సారి ఏకంగా రూ.20 నుంచి రూ.30 వరకూ పెంచడంతో వినియోగదారులపై తీవ్ర బారం పడింది. ఇదే అదునుగా వ్యాపారులు పాతస్టాకును కూడా కొత్త ధరలకు అమ్ముతూ వినియోగదారులు జేబులు గుల్ల చేస్తున్నారు.

- లీటరు ప్యాకెట్‌పై రూ.20 నుంచి రూ.30 వరకు పెంపు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నెలకు రూ.5 కోట్ల అదనపు భారం
- ఆందోళనలో వినియోగదారులు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

వంట నూనెలు సల సల కాగుతున్నాయి. లీటరు ప్యాకెట్‌పై రూ.20 నుంచి రూ.30 వరకూ ఒక్కసారిగా ధరలు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల దిగుమతి సుంకం పెంచింది. ఈ నేపథ్యంలో ధరలు అమాంతంగా పెరిగాయి. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు కొండదిగనంటున్నాయి. వరదలు, తుపానుల నేపథ్యంలో తాజాగా కూరగాయల ధరలు అదే బాటలో ఉన్నాయి. అయితే ఇప్పటికే నిల్వ ఉన్న సరుకును కూడా అధిక ధరలకు విక్రయించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కొంత మంది వ్యాపారులు నోస్టాక్ బోర్డును పెట్టి డిమాండ్‌ను సృష్టిస్తున్నారు. తాజా ధరల పెరుగుదలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా వినియోగదారులపై నెలకు రూ.5 కోట్ల అదనపు భారం పడుతోంది.

బడ్జెట్ తలకిందులు

సన్‌ఫ్లవర్ నూనె 15 లీటర్ల డబ్బా ఖరీదు గత వారం వరకు రూ.1,730 ఉండగా తాజాగా అది రూ.2వేలకు చేరింది. లీటరు ప్యాకెట్ ధర రూ.108 నుంచి రూ.125-రూ.130కి ఎగబాకింది. అంటే లీటరుపై రూ.17 నుంచి రూ.23 వరకు పెరిగింది. 15 లీటర్ల పామాలివ్ నూనె డబ్బా ధర వారం క్రితం వరకు రూ.1,530 ఉండగా, ఇప్పడది రూ.1,730 దాటింది. గతంలో లీటరు ధర రూ.95 ఉండగా తాజాగా రూ.115కి చేరింది. లీటరుకు రూ.20 వరకు పెరిగింది. వంటనూనెలు లేకుండా ఆహార పదార్థాల తయారీని ఊహించలేము. ఇప్పుడా వంటనూనె ధరల పెరుగుదలతో సామాన్య, మధ్య తరగతుల వంటింటి బడ్జెట్ గాడితప్పే పరిస్థితి ఏర్పడింది. పూజలకు వినియోగించే వివిధ రకాల నూనెల ధరలు కూడా అమాంతంగా పెంచేశారు. మొన్నటి వరకు లీటరు ధర రూ.100 - 110 వరకు వుండగా, అవి ఇప్పుడు రూ.125-130కి చేరాయి.

బ్లాక్ మార్కెట్‌కు తరలింపు

కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచనుందన్న సమాచారంతో మిల్లుల యజమానులు, వ్యాపారులు వంట నూనెలను బ్లాక్ మార్కెట్‌కు తరలించేశారు. రెండ్రోజుల క్రితం డబ్బులు చెల్లించుకుని డెలివరి ఇవ్వాల్సిన ట్యాంకర్లకు సంబంధించి మొత్తాన్ని వ్యాపారులకు వ్యాపారసంస్థలు వెనక్కి ఇచ్చేశాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా డబ్బు చెల్లిస్తే సరఫరా చేస్తామని షరతు విధించాయి. దీంతో హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు పెరిగిన ధరల ప్రకారమే విక్రయాలు ప్రారంభించారు. పామాయిల్, సన్‌ఫ్లవర్ అయిల్ మలేషియా నుంచి మన దేశానికి ఎక్కువగా దిగుమతి అవుతుంది

నెలకు రూ.5 కోట్ల అదనపు భారం

ఉమ్మడి జిల్లాలో 14.50 లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఆయా కుటుంబాలు నెలకు సుమారు 30 నుంచి 40 లక్షల లీటర్ల వంట నూనెను వినియోగిస్తున్నట్లు అంచనా. ఒక్కసారిగా లీటరుపై కనిష్టంగా రూ.20-30 పెరిగినందున నెలకు రూ.5 కోట్లు వరకు వినియోగదారులపై అదనపు భారం పడుతోంది. దసరా, దీపావళి వంటి ముఖ్య పండుగలు వరుసగా ఉన్న నేపథ్యంలో నూనె వాడకం భారీగా పెరుగుతుంది.

నూనె ధరలను నియంత్రించాలి

ఇటీవల నూనె ధరలు భారీగా పెరిగాయి. ఏడాది క్రితం రూ.100 లోపులో ఉండే ధర ఉప్పుడు రూ.130 వరకూ పెరిగింది. పండుగ వేళల్లో నూనె ధరలు పెరగడంతో అదనపు భారం తప్పడం లేదు. వీటిపై నియంత్రణ ఉండాలి.

- యు.శాంతిసరస్వతి, ఆదర్శనగర్, రాజమహేంద్రవరం

ఇసుక పాలసీ ఖరారు

అధికారులకు కలెక్టర్ ప్రశాంతి దిశానిర్ధేశం



అధికారులకు దిశానిర్ధేశం చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఉచిత ఇసుకపై నూతన పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లాలోని సంబంధిత అధికారులకు దిశానిర్ధేశం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ఉచిత ఇసుక పాలసీ, సరఫరా విధానం, వర్చువల్ శిక్షణ, ఫ్రీహోల్డ్ భూములపై రెవెన్యూ అధికారులకు జెసి ఎస్.చిన్నరాముడుతో కలిసి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక సరఫరా చేసే విధానాల్లో వినియోగదారులు ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. రవాణా, జిఎస్‌టి, తవ్వకం, లేబర్ ఛార్జీలను మాత్రమే వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇసుక రవాణ విషయంలో వాహనం కేటగిరీ, ఇసుక పరిమాణం, దూరం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత ధరలను నిర్ణయించిందన్నారు. ఆ మేరకు ధరను ఆన్‌లైన్‌లో చెల్లించి ఇసుకను పొందొచ్చన్నారు. జిల్లాలో మెట్రిక్ టన్నుకు ధర రూ.362గా నిర్ణయించారన్నారు. దీనికి అదనంగా రవాణా, తవ్వకం అనుబంధ ఖర్చులు చెల్లించాలన్నారు. ఆన్‌లైన్‌లో మాత్రమే లావాదేవీలు నిర్వహిస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయం వద్ద స్లాట్లను అనుసరించి ఇసుకను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇసుక ర్యాంప్ నుంచి వినియోగదారుని ఇంటి వరకు ఉన్న దూరాన్ని లెక్కించి, మెట్రిక్ టన్నులకు అయ్యే ఖర్చులతో పాటు కిలోమీటర్ల దూరం అనుసరించి, వాహనం కేటగిరి అనుసరించి నిర్ణయించిన ధరను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇసుక రవాణకు చెందిన వాహనానికి జియో ట్యాగింగ్ తప్పనిసరి అన్నారు. ఆటోమేటిక్‌గా ఇసుక ర్యాంపు వద్ద ఉన్న వాహనం ట్యాగ్ అవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు మరియు వాణిజ్యం శాఖ ద్వారా ప్రఋభుత్వం జిఒ 52 ద్వారా మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు.

ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు పర్యవేక్షణ కోసం అధికారులను నియమించామన్నారు. దీని కోసం పిఒఎస్ మిషన్లు, ప్రతి ర్యాంపు వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. బల్క్ బుకింగ్ విధానంలో జెసి అనుమతులు తప్పని సరి అన్నారు. జిల్లా స్థాయిలో ఇసుక రవాణా వాహనాలకు ఎంపనల్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు.

జెసి ఎస్.చిన్నరాముడు ఇసుక బుకింగ్ విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఆన్‌లైన్‌లో చెల్లింపులు తదితర అంశాలపై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఇసుక రవాణా చేసే విధానం సరుకు రవాణా సమయంలో నిర్ణయించి ధరలు వసూలు చేయడంతో పాటూ సమయపాలన పాటించడం అవసరం అన్నారు. జాప్యం జరిగిన సందర్భంలో అపరాధ రుసుము వసూలు చేస్తామని తెలిపారు.

రీ వెరిఫికేషన్ ఆఫ్ ఫ్రీ ఓల్డ్ లాండ్స్, 22ఎ భూముల ధ్రువపత్రాలు జారీ, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, తదితర అంశాలపై కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిసిఎల్ఎ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, అర్హత లేని దరఖాస్తుల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. మండల స్థాయిలోని ప్రతి ఒక్క దరఖాస్తుకు సహేతుకమైన విధానంలో పరిష్కారం చూపాలన్నారు ఈ సమావేశంలో ఆన్‌ఛార్జి ఆర్‌డిఒలు కెఎల్.శివజ్యోతి, ఆర్‌వి.కృష్ణనాయక్, మైన్స్ ఎడి ఎం.సుబ్రహ్మణ్యం, జిల్లా రవాణా అధికారి కెవివి.కృష్ణారావు, టూరిజం ఆర్‌డి వి.స్వామినాయుడు, రిజిస్ట్రార్ కె.ఆనంద రావు, సివిల్ సప్లయీస్ డిఎం టి.రాధిక, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఎల్ఐసి ప్రముఖ పాత్ర

ప్రజాశక్తి- కడియం

దేశాభివృద్ధిలో జీవిత బీమా సంస్థ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఎల్ఐసి రాజమహేంద్రవరం సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి అన్నారు. కడియపులంక సత్యదేవా(పుల్లా చంటియ్య) నర్సరీలో మంగళవారం జరిగిన ఎల్ఐసి ఏజెంట్ల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవితబీమా సంస్థకు ఏజెంట్లే కీలకమన్నారు. ప్రతి ఒక్కరికీ పాలసీలను ఇవ్వడం ద్వారా ఆర్థిక భరోసానివ్వడంలో ఏజెంట్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. అలానే ఏజెంట్లు కూడా మంచి వ్యాపారం చేసి ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఎల్ఐసి నేడు ఇంత ధృడంగా ఉంది అంటే దానికి ఏజెంట్ల కృషే కారణమన్నారు. ఈ సమావేశం అనంతరం సత్యదేవా నర్సరీ ఎమ్‌డి పుల్లా పెదసత్యనారాయణను, ఎస్‌డిఎం సంధ్యారాణి, ఎల్ఐసి అధికారులు, ఏజెంట్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ బ్రాంచ్ మేనేజర్ సూర్యనారాయణ, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అబ్రహం, ఏజెంట్స్ యూనియన్ అధ్యక్షులు ఆదిమూలం సాయిబాబా, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.



పుల్లా పెద సత్యనారాయణ ను సత్కరిస్తున్న ఎల్ఐసి అధికారులు, ఏజెంట్లు

నులిపురుగుల నివారణా మాత్రల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం నులిపురుగుల నివారణకు మాత్రలను పంపిణీ చేశారు. అధికారులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు : చాగల్లు హై స్కూల్లో నిర్వహించిన నులిపురుగుల నివారణా మాత్రల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. అంగన్‌వాడీ ప్రీ స్కూల్ పిల్లలు కలెక్టర్ గులాబీలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ టి.నిర్మలకుమారి, తహశీల్దార్ మెరికమ్మ, ఐసిడిఎస్ పీడీ కెఎస్‌ఆర్ బివి.విజయకుమారి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.మమ్మీ, హెచ్‌ఎం పి.వీర్రాజు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో 92 శాతం మంది పిల్లలకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేశామని వైద్యాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. 6,154 మందికి వీటిని అందించామన్నారు. ఈ నెల 25న మిగిలిన వారికి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జె.శ్రీనివాసరావు, పిహెచ్‌ఎన్ కెడివిఎల్.కుమారి, ఉపాధ్యాయులు, ఎఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

గోపాలపురం : మండలంలో అన్నదవరపేట, హుకుంపేట పిహెచ్‌సిల పరిధిలో 19 ఏళ్లలోపు పిల్లలకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. హుకుంపేట పిహెచ్‌సి పరిధిలోని 5,328 మందిలో 5,056 మంది పిల్లలకు, అన్నదేవరపేట పిహెచ్‌సి పరిధిలో 8,400 పిల్లలకు 8,236 మంది పిల్లలకు మాత్రలు వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జె.మణమ్మ, ఎం.ప్రసాద్, ఎ.వెంకటలక్ష్మి, దాకే గంగారాణి, మల్లిపూడి అచ్చిబాబు, బి.నాగలక్ష్మి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుళ్లలో విషజ్వరాల విజృంభణ



దుళ్లలో రోడ్లపైకి చేరిన మురుగునీరు

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం దుళ్ల గ్రామంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రజలు విష జ్వరాలతో అల్లాడి పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆయా గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు తగిన వైద్యం అందించాలని నిత్యం బాకాలు కొడుతోంది. అయితే క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితి లేదని దుళ్ల గ్రామస్తులు చెబుతున్నారు. సుమారు 15వేలకు పైగా గ్రామంలో నివశిస్తున్నారు. గ్రామంలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన బిసి కాలనీ, ఎర్ర కాలనీల్లో మురుగునీరు బయటకు పోయే మార్గం లేదు. కొన్నేళ్ల క్రితం ఈ రెండు కాలనీల్లో భూగర్భ డ్రెయినేజీలు నిర్మించినా ఉపయోగం లేకపోయింది. ఫలితంగా మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. ఈ కాలనీల ప్రజలు ఎన్నిసార్లు మొత్తుకున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇక్కడ డ్రెయినేజీల నిర్మాణం జరగట్లేదు. ఈ దుర్వాసన మధ్య దోమలతో సావాసం చేస్తూ రోగాలు బారిన పడుతూ దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నామని వారంతా ఏకరువు పెడుతున్నారు.

మండల కేంద్రమైన కడియానికి అతిసమీపంలో ఉన్న గ్రామాల్లో వైద్యశిబిరాలను నిర్వహించి స్థానిక వైద్యులు చేతులు దులుపు కుంటున్నారని పలువురు ప్రజా ప్రతినిధులే చెబుతున్నారు. దుళ్ల వంటి గ్రామాలు మండల కేంద్రానికి శివారులో ఉండంతో వైద్య సిబ్బంది ఇటువైపు కన్నెత్తి కూడా చూడట్లేదని గ్రామస్తులు చెబుతున్నారు. అత్యధికంగా రోజువారీ కూలీలు, నిరుపేదలు, వ్యవసాయ, చేనేత కార్మికులు నివసించే దుళ్ల గ్రామంలో కూడా విరివిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులను జ్వరాల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఏచూరి మృతి దేశానికి తీరని లోటు

ప్రజాశక్తి - చాగల్లు



ఏచూరికి నివాళులర్పిస్తున్న హమాలీలు

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటు అని ఎం.నాగేశ్వరరావు, బి.రమేష్ అన్నారు. మంగళవారం చాగల్లు ఐఎంఎఫ్‌ఎల్ డిపో హమాలీస్ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, బి.రమేష్, ఎం.నాగేశ్వరరావు, హమాలీలు పాల్గొన్నారు.

గాంధీతత్వంపై చిత్రలేఖన పోటీలు

చాగల్లు : మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో విద్యార్థులకు గాంధీ తత్వం నేటి భారతం అనే అంశంపై ఆన్‌లైన్‌లో చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సర్వోదయమండలి కార్యదర్శి ఎందుకూరి ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు తమ చిత్రాలను ispeducatin@gmail.com మెయిల్‌కు ఈనెల 24లోగా పంపాలన్నారు. వివరాలకు 9949093115 నెంబర్‌ను సంప్రదించాలన్నారు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చాగల్లు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని చాగల్లు పశువైద్యాధికారి ముఖేష్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తల్లి పేరుతో మొక్క (ప్లాంట్ ఫర్ మదర్) కార్యక్రమం మంగళవారం పలు ప్రాంతాల్లో నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ సాంకేతిక సహాయకుడు టి.రమణ మాట్లాడుతూ పల్లెల్లో కాలుష్య నియంత్రణకు స్థానిక యువత ఎక్కువగా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం తల్లి పేరుతో మొక్కల వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జొన్నకూటి నాగేంద్ర బాబు, సీనియర్ మెట్లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు వేమగిరి గ్రామస్తుల సాయం

కడియం : విజయవాడ వరద బాధితులకు వేమగిరి గ్రామస్తులు అండగా నిలిచారు. మాజీ సర్పంచ్ డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం రూ.లక్ష, టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్ రూ.25 వేలు, వేమగిరి కూటమి నాయకులు, గ్రామస్తులు ముందుకొచ్చి మొత్తంగా రు.3.14లక్షలు విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సూరపురెడ్డి జానకి రామయ్య, మాజీ ఎంపిటిసి వాసంశెట్టి నాగబాబు, గుత్తుల శేషగిరి, జోగి గోవిందు, సూరి శేఖర్, బిక్కిన వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని మంగళశారం నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ తేదీ నుంచి 17 రకు పిల్లలకు వ్యాసరచన, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్‌లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు సీతానగరం ప్రభుత్వ కళాశాల లెక్చరర్ డాక్టర్ బి.మాధవ్ అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఓజోన్ దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ రాబోయే తరాల కోసం పర్యావరణాన్ని కాపాడడం పరిరక్షించడం అందరి బాధ్యత అన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు ఓజోన్ పొరను కాలుష్యం నుంచి కాపాడుకోవాలన్నారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.మల్లికార్జున మాట్లాడుతూ ప్రకృతికి హాని కలిగించే పదార్థాలను వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జాకోబు, శ్రీధర్, వెంకటరావు, నరసింహ మూర్తి, త్రినాధ్, జె.సురేష్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ పడాల వీరభద్రరావు మృతి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం




సీనియర్ జర్నలిస్టు, కోస్తా సమయం పత్రిక అధినేత పడాల వీరభద్రరావు సోమవారం మృతి చెందారు. కొద్దిరోజులుగా ఆయన అనారోగ్యంతో బాదపడుతున్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో మంగళశారం రాత్రి మృతి చెందారు. పడాల వీరభద్రరావు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగా, తూర్పుగోదావరి జిల్లా అరసం అధ్యక్షులుగా సేవలు అందించారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న పలువురు నగర ప్రముఖులు సంతాపం తెలిపారు. పడాల కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు.

కవులకు నివాళి

ప్రజాశక్తి- కడియం

తెలుగు సాహిత్యంలో మరపురాని మరువలేని రచనలు చేసిన గురజాడ అప్పారావు, గుర్రం జాషువా, తాపీ ధర్మారావులు ముగ్గురూ ముగ్గురేనని తెలుగు ఆర్‌పి గొల్లపల్లి సత్యనారాయణ కొనియాడారు. కడియం, రాజమహేంద్రవరం రూరల్ తెలుగు ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం కడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సముదాయం కార్యదర్శి టి.సత్యనారాయణ కవుల చిత్రపటాలకు మాలాలంకరణ చేసి నివాలర్పించారు. ఉపాధ్యాయుడు ఏసుబాబు జాషువా పద్యాలను ఆలపించగా, సుదర్శనం తాపీవారి శాస్త్రీయ దక్పథం, సంపాదకునిగా ఆయన సేవలను వివరించారు. గురజాడ పూర్ణమ్మ గేయాన్ని కె.రమణమ్మ అద్భుతంగా ఆలపించగా, జెఎ.రాము, ఐఎఫ్‌బిని ఎన్ని విధాలుగా ఉపయోగించుకోవచ్చో తెలియజేశారు. ఎంఇఒలు వై.నాగేశ్వరరావు, పి.మణికుమార్ పర్యవేక్షించారు.

కార్టూ'నిజం'



జిల్లాలో స్వచ్ఛతాహి సేవా ర్యాలీలు

జిల్లాలో మంగళవారం పలుచోట్ల స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - యంత్రాగం

చాగల్లు : మంగళవారం స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా చాగల్లు పంచాయతీ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఐసిడిఎస్ అధికారి డి.మమ్మీ, సెక్టార్ సూపర్‌వైజర్ పివి.పద్మావతి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: 15 రోజులపాటు నిర్వహించే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని ఎంపిడిఒ జివిఎస్‌ఆర్‌కె.రాజు పిలుపునిచ్చారు. మంగళవారంఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యదర్శి యు.ముత్యాలునాగ్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఆయా గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో మానవహారాలు, ర్యాలీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే అది పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యమని డిపిఒ రాంబాబు అన్నారు. తాళ్లపూడిలో ఉద్యోగులు, విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఒతో పాటు ఎంపిడిఒ రమణ గ్రామ కార్యదర్శి ఆశ అలేఖ్య ఐకెపి ఎపిఎం రోజ్ మాణిక్యం సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



చాగల్లులో విద్యార్థుల మానవహారం

గోకవరం పంచాయతీ కార్యదర్శి టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ నుంచి దేవీచౌక్ మీదుగా ఎంపిడిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'మహా వందనం'లో పాల్గొన్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం రాజ పబ్లిక్ స్కూల్లో ప్రిన్సిపల్ పట్నాల సూర్యాప్రకాశరావు ఆధ్వర్యంలో మంగళవారం మహా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జగ్గంపేట ఎంఎలశ్రీ జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించడం కోసం మహా న్యూస్ సిఎండి మారేళ్ల వంశీకృష్ణ ఏర్పాటు చేసిన మహా వందన కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. వివిద పోటీల్లో విద్యార్థులకు బహుమతులను ఎంఎల్ఎ జ్యోతుల అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి.రమా నాగలక్ష్మి, పి.నాగేంద్ర, బత్తుల వీరభద్రరావు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.25వేల విరాళం

విజయవాడ వరద బాధితులకు గోకవరం రాజ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు, సిబ్బంది, యాజమాన్యం సేకరించిన రూ.25వేలను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూకు ప్రిన్సిపల్ పి.సూర్యాప్రకాష్‌రావు ఆధ్వర్యంలో అందించారు.

వరద బాధితులకు ఆపన్నహస్తం

గోపాలపురం : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ మానవత్వంతో ముందుకు రావాలని కొండవీటి విద్యాసంస్థలు సెక్రటరీ, కరస్పాండెంట్ కెఎస్‌డి.ఆశీర్వాదం పిలుపునిచ్చారు. మంగళవారం ఆశీర్వాదం విలేకరులతో మాట్లాడారు. గోపాలపురం కొండవీటి విద్యాసంస్థలు గౌతమి జూనియర్ కళాశాల, కొండవీటి డిగ్రీ కళాశాల, కొండవీటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు సౌజన్యంతో రూ.1లక్ష విలువ చేసే నిత్యావసర సరుకులను సోమవారం బాధితులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.సునీత, కళాశాల ప్రిన్సిపల్ సంపత్, ప్రసాద్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కడియం : నాటిన ప్రతి మొక్క రాబోయే తరాల వారికి ఉపయోగంగా ఉండాలని, మొక్కను నాటి దానిని సంరక్షిస్తేనే ప్రతిఫలం ఉంటుందని వీర హనుమాన్ నర్సరీ అధినేత, టిడిపి రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ అన్నారు. కడియం మండలంలో గల వివిధ ప్రభుత్వ పాఠశాలలకు నెల రోజులుగా చిన్నారులు ఇష్టపడే ఖరీదైన పండ్ల జాతి మొక్కలను అందజేస్తున్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు కడియం ఎంఇఒల ద్వారా వీటిని మార్గాని అందిస్తున్నారు. మండల పరిధిలోని మురమండ ఎంపిపి పాఠశాలకు చిన్నారులు అమితంగా ఇష్టపడే తక్కువ కాలంలో ఫలాలను ఇచ్చే హైబ్రిడ్ జాతులైన నేరేడు, వాటర్ ఆపిల్, మామిడి, జామ వంటి మొక్కలను అందజేశారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి - ఆలమూరు, ఆత్రేయపురం, చాగల్లు

పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక శివారు పంట పొలాల్లో ముగ్గురు వ్యక్తులు పేకాడుతున్నారన్న సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.2,420 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. అలాగే ఆత్రేయపురం మండలంలోని పులిదిండి శివారును పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. వారి నుంచి రూ.2,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం శివారులో పేకాట శిబిరాలపై ఎస్ఐ కె.నరేంద్ర సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.21,810, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

గోదావరిలో మృత దేహం లభ్యం

ప్రజాశక్తి- ముమ్మిడివరం

మండల పరిధిలోని పళ్ళవారిపాలెం వివేకానంద వారధి వద్ద గోదావరి నది పాయలో ఒక వ్యక్తి మృతదేహం మంగళవారం లభ్యమైంది. గోదావరిలో మృతదేహం తేలుతున్నట్లు స్థానికులు ముమ్మిడివరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్ఐ డి.జ్వాలాసాగర్ సిబ్బంది మృతదేహాన్ని గోదావరి నుంచి బయటకు తీసి ఆ మృతదేహంపై ఉన్న ఆధారాలు పరిశీలించారు. మృతుడు విజయవాడ రూరల్ మధురానగర్‌కు చెందిన ముద్దన సూర్య నారాయణ(53)గా గుర్తించారు. సూర్యనారాయణ గతంలో గంజాయి రవాణా కేసులో నిందితుడిగా అనకాపల్లి జిల్లా చోడవరం కోర్టుకు వాయిదాలకు వెళుతూ వస్తూ ఉండేవాడు. మృతదేహానికి శవ పంచనామా నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - రాజానగరం

హత్యాయత్నం కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కోర్టుకు తరలించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సిఐ ప్రసన్న వీరయ్యగౌడ్ మీడియాకు ఈ వివరాలు వెల్లడించారు. రంగంపేట మండలం సుభద్రంపేటకు చెందిన పూసల సుబ్రహ్మణ్యం రాజానగరం ఎస్‌పి.రాజు లేఅవుట్‌లో నివాసం ఉంటున్న కర్రి శ్రీనివాస్‌కు అప్పు ఉన్నాడు. తనకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించాలని శ్రీనివాస్ సుబ్రహ్మణ్యాంను అడిగాడు. దీంతో సుబ్రహ్మణ్యం శ్రీనివాస్‌పై కక్షగట్టాడు. ఈనెల 12వ తేదీ రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ ఒంటరిగా కారులో ఇంటికి వెళ్తున్నాడు. తాను ఉంటున్న లేఅవుట్ గేట్ వేయడంతో కారు దిగి గేట్ తీస్తున్నాడు. ఈ సమయంలో పూసల సుబ్రహ్మణ్యం, అతని స్నేహితులు నందూరి వీరబాబు, ముమ్మిడి మునిసాయి, నున్న అభిషేక్, ముమ్మిడి దుర్గాబాయి కలిసి సుత్తితో శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డారు. చేతికి, నడుముపైనా గాయాలతో అక్కడ నుంచి శ్రీనివాస్ తప్పించుకున్నాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ మనోహర్ కేసు దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడిన సుత్తిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. వారిని కోర్టుకు తరలించారు. త్వరగా నిందితులను గుర్తించి కోర్టులో హాజరు పరిచినందుకు ఎస్ఐ మనోహర్, హెడ్ కానిస్టేబుల్ కెవి సత్యనారాయణ, కానిస్టేబుల్ మణికంఠలను ఎస్‌పి నరసింహకిషోర్, సిఐ ప్రసన్నవీరయ్యగౌడ్ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

తూర్పుగానుగూడెం జాతీయ రహదారిపై మోటారు సైకిల్ రాంగ్ రూట్ లో వచ్చి ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. రాజానగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రాజమండ్రి నుంచి జగ్గంపేటకు బైకుపై గొర్ల వెంకటరమణ(37), కుమారుడు రోహిత్ శ్రీరాం వెళ్తున్నారు. ఐఎస్‌టిఎస్ ఇంజినీరింగ్ కళాశాల సమీపానికి వచ్చేసరికి రాజమండ్రి వైపునకు బైకుపై వెళ్తున్న వ్యక్తి ఎదురుగా వచ్చి వీరిని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తండ్రీకొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు జిఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వెంకటరమణ మృతి చెందాడు. రోహిత్‌శ్రీరామ్ నడుముకు బలమైన గాయం కావడంతో కాళ్లకు చలనం లేదు. దీనిపై ఎస్ఐ మనోహర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేషనల్ డీ వార్మింగ్ డే పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పిఠాపురం

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పట్టంలోని స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వి.కేశవరావు, పిహెచ్‌సి వైద్యులు వై.వినయ్‌కుమార్ నేషనల్ డి వార్మింగ్ డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకూ అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో అల్ బెండ్జోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తప్పనిసరిగా విద్యార్థులు ఈ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ సుందరయ్య, రాజేంద్రప్రసాద్, రామారావు, హుస్సేన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాశీ విశ్వనాథం, పులి ప్రసాదు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నులి పురుగు నియంత్రణ మాత్రలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అపరిశుభ్ర ఆహారం, కలుషిత నీరు సేవించడం వంటి వాటి వల్ల పిల్లల కడుపులో నులిపురుగులు చేరి భరించలేని కడుపునొప్పి, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటివి వ్యాపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం హెల్త్ ఆఫీసర్స్ డాక్టర్ టి. రామకిషోర్, డాక్టర్ కె.దినేష్‌కుమార్, ఆదిత్య ప్రొఫెసర్లు వి.సత్యనారాయణ, డాక్టర్ ఎ.వానతి, కన్వీనర్ డాక్టర్ బిహెచ్‌వి.వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.రాంబాబు పాల్గొన్నారు.

నవర కాంప్లెక్స్ ఎత్తివేతపై గ్రామస్తుల నిరసన

ప్రజాశక్తి - సామర్లకోట



నవర హైస్కూల్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మండలంలోని నవర కాంప్లెక్స్‌ను ఎత్తివేసే చర్యలపై గ్రామస్తులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా ఉన్న నవర కాంప్లెక్స్‌ను ఎత్తివేసి ఉండూరు కాంప్లెక్స్‌లో కలిపివేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. పాఠశాల హెచ్‌ఎం, ఎఇఒ శివరామకృష్ణయ్య వ్యక్తిగత ప్రయోజనాలను పొందేందుకు ఇలా తమ కాంప్లెక్స్‌ను ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. డిఇఒ, ఎంఇఒ వచ్చి లిఖిత పూర్వకంగా హామీ ఇస్తేనే నిరసనను విరమించేదని స్పష్టం చేశారు. దీంతో డివైఇఒ కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-1 వై శివరామ కృష్ణయ్య, సిఐ కృష్ణభగవాన్ గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో చర్చించారు. గ్రామస్తుల డిమాండ్‌ను డిఇఒ దృష్టికి తీసుకెళ్లారు. నవర కాంప్లెక్స్‌ను కొనసాగిస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

ఉత్తమ పద్ధతులతో పశుగణాభివృద్ధి

ప్రజాశక్తి - తాళ్లరేవు


ప్రత్యేక శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

పశువుల పెంపకంలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారానే పశుగణాభివృద్ధి సాధ్యమవుతుందని పశుసంవర్ధక శాఖ ఎడి బ్రహ్మవేద అన్నారు. మండలంలోని నీలపల్లి పంచాయతీ నేరెళ్ళంకలో వైద్యురాలు డి. సుధా పర్యవేక్షణలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ చిట్టూరి నాగమణి ప్రారంభించారు. ప్రతి పశువుకు పచ్చగడ్డి, ఎండు గడ్డి కాకుండా వేరుశనగ, నువ్వు పప్పు తెలగపిండి, వంటి పోషకాహారాన్ని ప్రతిరోజు అందించాలన్నారు. ఎదకొచ్చిన పశువులకు ప్రభుత్వం ద్వారా అతి తక్కువ ఖర్చుతో ఇచ్చే ఇంజక్షన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకట రమణ, వస్కా రెడ్డి, వైద్యులు డాక్టర్ సుధీర్, శ్రీనివాస్, శుభశ్రీ, రమణమూర్తి, ప్రియాంక, సుధా గంగమయి, కళ్యాణి పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి మహోత్సవం


కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎంఎల్ఎ వనమాడి

ప్రజాశక్తి - కాకినాడ, గండేపల్లి, పెద్దాపురం

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్, ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా విశ్వకర్మ పుట్టినరోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది సెప్టెంబర్ 17న నిర్వహిస్తుందన్నారు. ఎంఎల్ఎ వనమాడి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించడం గొప్ప శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎం.లల్లి, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారులు ముత్యాల సుబ్బారావు, ఎన్.రాజేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే గండేపల్లిలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని అన్నదానం క్యార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘము ఆధ్వర్యంలో ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక బస్టాండ్ సమీపంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాళాబత్తుల సాయి, వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు, కూటమి నామయకులు పాల్గొన్నారు.


పెద్దాపురంలో పాల్గొన్న ఎంఎల్ఎ చినరాజప్ప

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం



ఫిజియోథెరఫీ చేస్తున్న వైద్యులు

స్థానిక మహాత్మాగాంధీ పాఠశాల ఆవరణ లోని భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియో థెరపీని వికలాంగ బాలల తలిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఫిజియో థెరపిస్టు డాక్టర్ అపర్ణ అన్నారు. మంగళవారం భవిత కేంద్రంలో వికలాంగ బాలలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక వైకల్యం,సెరబ్రల్ పాలసీ వైకల్యం ఉన్న పిల్లల తల్లిదండ్రులు ప్రతి వారం భవిత కేంద్రంలో జరిగే ఈ ఉచిత ఫిజియోథెరపీకి తమ పిల్లలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు పాల్గొన్నారు.

నేడు యానాంలో బంద్

ప్రజాశక్తి - యానాం

ప్రజలపై అధిక విద్యుత్ ఛార్జీలు వేయడాన్ని నిరసిస్తూ పుదుచ్చేరి వ్యాప్తంగా బుధవారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం యానాం కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులరిటీ అథారిటీ ప్రజాభిప్రాయం పనిలేకుండా ప్రజలపై అదనపు విద్యుత్ ఛార్జీలు వేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వినియోగదారుడు వాడుకున్న విద్యుత్ బిల్లు కంటే అదనపు ఛార్జీతో డబల్ బిల్ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తయారు చేసే కంపెనీలకు నష్టం వచ్చిందని, కొంతమంది పరిశ్రమల యాజమాన్యం వాడుకున్న బిల్లు కట్టకుండా ఎగ్గొట్టిన బిల్లు కూడా ప్రజలపై ప్రతినెల అదనపు ఛార్జీలు వేసి సామాన్య, పేద, ప్రజలపై నడ్డి విరిసే విధంగా ఎలక్ట్రిసిటీ యాజమాన్యం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. 2021 వినియోగ దారుడు బిల్లు కట్టేసినప్పటికీ అప్పటినుంచి సర్ ఛార్జీల పేరుతో అదనపు ఛార్జీలు వేయడం చాలా దారుణమన్నారు. యానాంలో బుధవారం జరగబోయే బంద్‌ను కార్మికులందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఆవాస్ యోజన గృహాల ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నూతనంగా నిర్మించిన 17 గృహాలను ఎంఎల్ఎ వనమాడి కొండబాబు మంగళవారం ప్రారంభించారు. పర్లోవపేట పూలే కాలనీలో గృహ లబ్ధిదారులు చేత కొబ్బరికాయ కొట్టి గృహ ప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఆశయంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పర్లవపేట పూలే కాలనీలో 20 గృహాలు మంజూరు కాగా మంగళవారం 17 గృహాలకు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిఇ సత్యనారాయణ రెడ్డి, ఏఇలు రమణారెడ్డి, విగ్నేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. వివిధ గ్రామాల్లో గోడలపై ప్రకృతి వ్యవసాయం వల్ల ప్రయోజనాలపై నినాదాలను రాశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఇలియాజర్ మాట్లాడుతూ రైతన్నలు క్రమేపి రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడడంతోపాటు రైతన్నలు పెట్టుబడి తగ్గడంతో ఆర్థికంగా పరుపుష్టి పొందుతారని వివరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం మరలావ 11 కెవి ఫీడర్‌పై ఆర్‌డిఎస్ఎస్ పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల దివిలి సబ్ స్టేషన్ పరిధిలోని చదలాడ, ఉలిమేశ్వరం, కాండ్రకోట, గుడివాడ, సిరివాడ, మరలావ, తూర్పుపాకలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

నవోదయకు 23 వరకూ గడువు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో 6 వ తరగతిలో ప్రవేశ పరీక్షకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 23 వరకు పొడిగించినట్లు నవోదయ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5 తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ప్రవేశ పరీక్ష 2025 జనవరి 18 న జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు నవోదయ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నగర సమస్యలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - కాకినాడ

నగర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్‌ను ఆయన కలిసి వివిధ సమస్యలపై 4 వినతిపత్రాలను అందించారు. వినతిపత్రాల ద్వారా మీ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

NAME CHANGE

My old name is Manuri Surendra . My changed name is Charles Surendra Manuri . From today onwards i will be called as **Charles Surendra Manuri**

Address:
Sangaigudem
Deverapalli Mandal
East Godavari District
Andhra Pradesh
Mobile: 8919554500

దస్తావేజులు పోయినవి

నాక్లయింటు, తూ.గో.జిల్లా, సీతానగరం మండలం, సీతానగరం గ్రామ డోరు నెం.6-65/1రు కాపురస్తులు అయిన శ్రీగోలికారుణ్య (తండ్రి లేటు భాను ప్రకాష్). నాకు యిచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది. నా క్లయింటు G.P.A. హోల్డరుగా ఉన్న ఆస్తి అనగా కాటవరం గ్రామం తాలూక సర్వే నెం.58 తాలూక చ.గ.198లు స్థలం యొక్క ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన సీతానగరం స.బు.డి.లో ది.16.07.2004 రిజిష్టరీ కాబడిన క్రయ దస్తావేజు నెం.**647/2004** రును ది.**13-09-2024**న ఉదయం సుమారు **10-30**గం.లకు జిరాక్స్ తీసుకొనుటకు ఇంటి నుండి సీతానగరం సెంటరుకు వెళుతున్న సమయంలో దారిలో పడిపోయినవి. నా క్లయింటు ఎంత వెదికిననూ దొరకలేదు. కావునా సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు ఎవరికైననూ దొరికినచో నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలసినదిగా కోరడమైనది. దస్తావేజు యిచ్చినవారికి తగిన బహుమతి యివ్వబడును.

నాళంలక్ష్మణరావు. అడ్వకేట్
రాజమహేంద్రవరం,9490646441

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 15/2024
O.S.No. 143/2022

Between:
గోపు బాపన్న దొర ...DHr
అండ్
బుద్ధాల వీరవెంకటరమణ ...JDr
టు: JDr:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.

పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది.30-09-2024 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
15-09-2024 సెల్: 8639716555

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 14/2024
O.S.No. 142/2022

Between:
గోపు కృష్ణ సత్యనారాయణ ...DHr
అండ్
బుద్దాల వీరవెంకటరమణ ...JDr
టు: JDr:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.

పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది.30-09-2024 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
15-09-2024 సెల్: 8639716555

'వివేకానంద'లో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం

ప్రజాశక్తి-రాజోలు

మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకనందా ఇంగ్లిషు మీడియం స్కూల్లో మంగళవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. కరస్పాండెంట్ పివివి.వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా సెప్టెంబరు 16న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహిస్తారన్నారు. జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరకు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది అని తెలిపారు. విద్యార్థులు చిత్రీకరించిన ఓజోన్ చిత్రపటాలు ఆకట్టుకున్నాయి.

గుమ్మిలేరులో సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి-ఆలమూరు

గుమ్మిలేరులో సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక హెల్త్ సెంటర్ నందు మంగళవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పోషణ అభియాన ర్యాలీ నిర్వహించి, పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మందపల్లి జాస్మిన్, ఎఎన్ఎం నేధులూరి వరలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాన

ప్రజాశక్తి-ఆలమూరు

విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ అన్నారు. మూలస్థాన అగ్రహారం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్ఐ ఎం.అశోక్ ఆధ్వర్యంలో పలు అంశాలపై సదస్సు నిర్వహించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'పిఎం ఆవాస్‌యోజన 2.0' లో సీతమ్మకు గృహం మంజూరు

ప్రజాశక్తి-అమలాపురం

పిఎం ఆవాస్ యోజన 2.0 గ్రామీణ పథకం కింద కాట్రేనికోన మండలం బ్రహ్మ సమాజం గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు సంగాని సీతమ్మ గృహం మంజూరు అయిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ప్రధాని మోడీ భువనేశ్వర్ నుంచి లైవ్ స్ట్రీమింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రారంభించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా సంగాని సీతమ్మ గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
F.C. O.P. NO. 1646/2023

Between:
Smt. Maroju Sirisha, W/o. Veera Babu .... Petitioner
AND
Maroju Veera Babu, S/o. Nuka Raju .... Respondent
To,
Maroju Veera Babu, S/o. Nuka Raju, R/o. D.No.5-117, Rajaraopet, Bikkavolu - 533 343, East Godavari District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని ది.21-10-2024 వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేదీ: 21-10-2024

యం. రామనాథ్,
వాది తరపు అడ్వకేట్
శేషాద్రి శాస్త్రి వీధి, గవర్నర్‌పేట,
విజయవాడ 520 002.
సెల్: 9440150556

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE KAKINADA
IA NO: 163/2020. in As No 175/2019

Between:
Datla Mangapathi Raju ...Appellant
and
Palika Suribabu Died and other's ...Respondents

To 8th Respondent
Palika Prasanna w/o vittanala Murali D.NO-1-160, Neralammagudi stree, cheediga Kakinada Rural maandal Kakinade District

పై నెంబరు కేసులో 8వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక తప్పించుకు తిరుగుతున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**27-09-2024** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం.**10.30**ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గా హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయగలరు. లేని యెడల పై కేసు మీపరోక్షమున తీర్మానించబడును.

A.V.Ch.S.S.మూర్తి
A.సత్యవతి
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9848338335

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు : కాకినాడ
EA. No.100/2023, E.P.No.15/2017
O.S.No.50/2013

Between
చుండ్రు శ్రీహరిరావు ... పిటీషనర్
మరియు
కర్రి వెంకటకృష్ణారెడ్డి (Died) & వగైరా .. రెస్పాడెంట్లు
R2 కర్రి సరోజిని దేవి, W/o. కృష్ణారెడ్డి, డోర్ నెం. 69-4-23, సర్పవరం జంక్షన్, కాకినాడ
R3 కర్రి తిరుమలరెడ్డి, S/o. కృష్ణారెడ్డి, డోర్ నెం. 69-4-23, సర్పవరం జంక్షన్, కాకినాడ
R4 కర్రి శ్రీనివాసరెడ్డి, S/o. కృష్ణారెడ్డి, డోర్ నెం. 69-4-23, సర్పవరం జంక్షన్, కాకినాడ
R5 నల్లమిల్లి లక్ష్మీరాజ్యం, W/o. శేషారెడ్డి, డోర్ నెం. 2-13-15, లేడీస్ హాస్టల్ రోడ్, వెంకటనగర్, కాకినాడ

పై నెంబరు E.A. No.100/2023 లో కర్రి వెంకటకృష్ణారెడ్డి గారికి మిమ్మల్ని వారసులుగా చేర్చమనే పిటీషన్‌లో మీరు 2 నుండి 5వ రెస్పాండెంట్లు అయ్యివున్నారు. శ్రీ కోర్టువారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ **ది. 27-09-2024** తేది వాయిదా అయ్యివున్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల పై పిటీషన్ తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియపరచటమైనది.

By Court Order
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్,
కాకినాడ డోర్‌నెం. 12-1-40, జవహర్ వీధి, కాకినాడ
14-9-2024 ఫోన్: 0884-2367503, 98483 14081

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలో నవోదయ ప్రవేశ పరీక్షకు సిద్ధమయ్యే 70 మంది విద్యార్థులకు మంగళవారం స్టడీ సత్య స్కాన్ అధినేత కాదా వెంకటరమణ వీటిని అంద జేశారు.ప ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల ద్వారా ఎంపిక కాబడిన విద్యార్థులకు స్కాలర్ షిప్ వస్తుందని, నవోదయ స్కూల్లో ప్రవేశం పొందుటకు ఈ పుస్తకాలు ఉపయోగపడతాయి అని తెలియ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు, కుందూరు సర్పంచ్ పంపన సత్యానందం, పాఠశాల హెచ్‌ఎం పిల్లి శ్రీనివాస్, గ్రామ పెద్దలు పల్లా చినబాబు, వనచర్ల శ్రీనివాసు, తాడి హరికష్ణ, పామర్తి బాబీ, జగతా రమణ పాల్గొన్నారు.

పెరియార్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో ప్రజ్ఞా సాహితీ ఉపాధ్యక్షుడు శరత్ అద్వర్యంలో మంగళవారం సామాజిక విప్లవకారుడు పెరియార్ ఇవి.రామసామి నాయకర్ 145వ జయంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజ్ఞా సాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పుల్లేపు వెంకటేశ్వర రావు మాట్లాడారు. అనంతరం అంబేద్కర్, పెరియార్ రామసామి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘ నివాళులర్పించారు కార్యక్రమంలో గెల్లా రాజేంద్ర శ్రీను ప్రసాద్ శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతి కార్యాలయము, రావులపాలెం

ఆ.క. నెం. 56/2022-ఎ1 తేది. 16-09-2024

బహిరంగ వేలం ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామపంచాయతీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని ఈ దిగువ ఉదహరించిన షాపును 2 సంవత్సరములు కాలమునకు అనగా ది. 01-09-2024 నుండి ది. 31-07-2026 వరకు లీజుకు ఇచ్చుటకుది. 23-09-2024వ తేదీ సోమవారం ఉదయం 10.00 గం॥ల నుండి రావులపాలెం గ్రామపంచాయతి కార్యాలయము వద్ద పంచాయతి కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గారి బహిరంగ వేలము నిర్వహించబడును. కావున సదరు షాపులు కొరకు ఆసక్తి గల వారు నోటిఫికేషన్‌లోని షరతులకు లోబడి బహిరంగ వేలము నందు పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

వ. నెం.	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	లీజు కాలపరిమితి షాపు ఒక్కింటికి	సాల్వెన్సీ వివరం షాపు ఒక్కింటికి	ధరావత్తు షాపు ఒక్కింటికి
1.	పాత షాపింగ్ కాంప్లెక్స్ క్రింది భాగం షాపు నెం.19	2 సంవత్సరాలు (ది.01-09-2024 నుండి ది. 31-07-2026)	రూ.3,00,000/-	రూ.50,000/-

షరతులు:
1. వేలం షరతులకు మిగిలిన వివరములను పంచాయతి కార్యాలయము పని వేళల యందు తెలుసుకొనవచ్చును.
2. గ్రామపంచాయతికి ఏవిధమైన బకాయి ఉన్న వారు పాట నందు పాల్గొనుటకు అనర్హులు.
3. ఏ కారణం చేతనైన వేలం పాటను ఖాయపర్చుటకు గాని, రద్దుపర్చుటకు గాని లేక వాయిదా వేయుటకు గాని పంచాయతి కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.
4. సదరు వేలం పాటలు ఓపెన్ ఆక్షన్ పద్ధతిన మరియు సీల్డు టెండర్లు ద్వారా తీసుకొనబడి నిర్వహించడును.
5. రూ. 5000/- డి.డి. (డిమాండు డ్రాఫ్ట్) తిరిగి చెల్లించబడనది షాపు ఒక్కింటికి పంచాయతి సెక్రటరీ, రావులపాలెం వారి పేరున డి.డి. తీసి బహిరంగ వేలము పాటలో పాల్గొనవలెను.

సం/- **పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతి, రావులపాలెం

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KAKINADA
AACF No. 110 Of 2020
Prasent: Smt.P.RAMA LAKSHMI PATNAIK

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) AMALAPURAM Branch, Represented by its Foreman/Branch Manager, ...Disputant
AND
Sri. P. Poleswara Rao And Others.
3. MATTAPARTHI NAVEEN, S/o M.Nageswara Rao, Hindu, 32 Years, Prop: M/s Vani Travels, Coconut Business, Opp ONGC, Nagaram, Mamidikuduru Mandal, R/o D.No.1-131, MAKANAPALEM, Mamídikuduru Mandal, Dr.B.R.A. Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ॥**4,67,047/-**లు కొరకు దావాధాఖలు చేసియున్నారు. మూడవ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది.**27-09-2024**వ తేదికి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆ రోజు అనగా ది.27-09-2024వ తేదీన ఉదయం గం॥.**11.00** ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్,జిల్లా రిజిష్టార్ ఆఫీసు కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను, లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

kakinada BY ORDER OF DEPUDY REGISTRAR OF CHITS
Date:10-09-2024 KAKINADA

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 1/2024

Between:
Mallapureddy Subhadramma, W/o. late Suryaprakasha Rao, D.No. 1-45/6, Kothaplli Village, Gokavaram Mandal, Rajamahendravaram JCJC. ...*Plaintiff*
AND
Vemula Venkata Srinivas and Others ...*Defendants*

Defendant No-9: Dindi Ramya, W/o. Raveendra, D.No. 23-2-15, Vempapati Street, Kakinada, Kakinada JCJC.

Defendant No-10: Dindi Alekhya, W/o. Srihari, D.No. 25-4-14, Kommireddy Street, Balaji Cheruvu, Kakinada JCJC.

పై నెంబరు దావా D9 and D10 ల హాజరు నిమిత్తం దివి. 25-9-2024కు పై కోర్టులో వాయిదా అయివున్నది. సదరు విషయమై Defendants 9 and 10 లకు ఏమయినా ఆక్షేపణలున్న ఎడల వారు **దివి. 25-9-2024వ తేదీన** స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై శ్రీకోర్టు వార్కి మనవి చేసుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే Exparty Orsders Pass కాబడును.

బి.సౌజన్య
రాజమండ్రి వాది తరపు అడ్వకేటు
5-9-2024 రాజమండ్రి